# దూరపు కొండ



మధురమైన గత స్మృతులు గుండె తెర మీద కదలాడినప్పుడు ఆ అనుభూతి అనిర్వచనీయంగా వుంటుంది.

ఇప్పటికీ ఆమె గుర్తొచ్చినప్పుడల్లా అనిర్వచనీయమైన ఆ అనుభూతి వొళ్ళంతా వ్యాపిస్తుంది. దాంతోపాటే నేను చేసిన పొరపాటు కూడా తలపుకొచ్చి మనసు బాధగా మూలుగుతుంది.

పదేళ్ళ క్రితం పరిచయమైంది కల్పన తిరుపతిలో.

తిరుపతిలో రెండు రోజులు గడపడానికి నిశ్చయించుకుని ముందుగా డ్రాఫ్టు పంపి ఎ.టి.డి.లో రూం బుక్ చేయించుకున్నాను.

మొదటి రోజు సర్వదర్శనం చేసుకోడానికని 'వైకుంఠం' వేపుకి వెళ్తుండగా ఎదురయింది ఆమె - వైకుంఠానికి దారి చెప్పమని.

ఆమెది చూడగానే ఆకట్టుకునే ముఖవర్చస్సు. చూపు మరల్చుకోడానికి వీలుకాని అవయవ సౌష్టవం.

కొన్ని క్షణాలు సమాధానం చెప్పడం మరచిపోయి ఆమెనే చూస్తూ వుండిపోయేను.

మొదటిరోజు ఆమెతో చేసిన సర్వదర్శనం, రెండో రోజు ఇద్దరం కలిసి హాజరైన సుప్రభాత సేవ, సంజె చీకట్లు అలుముకుంటుండగా దూరంగా కనిపించే చంద్రగిరిలోని లైట్ల కాంతి, పంచుకు తిన్న ప్రసాదం, ఆరాధనగా ఒకరి కళ్ళల్లోకి ఒకరం చూసుకుంటూ "మనది జన్మ జన్మల సంబంధం కదూ అని గార్డెన్‌లో చెప్పుకున్న ఊసులు" తిరుపతి విడిచిపెట్టినా నన్ను వెంటాడడం మానలేదు.

పదేళ్ళ క్రితం నేను చేసిన పొరపాటు కారణంగా ఆ కలల రాణి, నా ప్రేయసి, ఊర్వశి ఇప్పుడు లేదు. ఆమె స్థానంలో ఇప్పుడుంది నా భార్య. ఆ కల్పనను పెళ్ళాడడమే నేను చేసిన పెద్ద పొరపాటు.

ఆమెలాంటిది కాదు ఈమె. ఎంత తియ్యగా వుండేవి ఆమె పలుకులు. ఇప్పుడే మెవి ములుకులు. గుచ్చుకుంటున్నాయి, బాధిస్తున్నాయి. ఇలా, జరుగుతుందనుకుని వుంటే 'ఆవిడ'ను చేసుకునేవాడినే కాదు—"మా ఆవిడను."

—'మాధవీ సనారా'



## ఆంధ్రా–బెంగాలీ

ఒకసారి మదరాసు సెంట్రల్ స్టేషన్‌లో ఒక అరవాయన ఆంధ్రుడికీ, బెంగాలీ వాడికీ తేడాని యిలా వివరించాడు సోదాహరణంగా:

తిరగని ఫేన్ వైపు దిక్కుముఖం వేసుకొని చూస్తుండేవాడు ఆంధ్రుడు.

ఆ ఫ్యాన్ మీదకి చేతి బాంబు విసరాలనుకునే వాడు బెంగాలీ. ఎంత తేడా?


## కనబడుటలేదు!

పేరు జానకి. ఆమె నిత్య సాహిత్య లైబ్రరీ నుంచి మల్లాది వెంకట కృష్ణమూర్తి తాజా నవల 'వినాయకరావు పెళ్ళి'ని తీసుకువెళ్ళి కనబడుటలేదు. మిగతా పాఠకులు ఆ నవలను గురించి గోల చేస్తున్నారు. జానకి ఆచూకీ తెలిసినవారు క్రింది చిరునామాకి తెలియచేయగలరు.

నిత్యసాహితీ లెండింగ్ లైబ్రరీ
C/o నవసాహితి బుక్ హౌస్
ఏలూరు రోడ్, విజయవాడ — 520 002



మల్లాది వెంకటకృష్ణమూర్తి
తాజా నవల
వినాయకరావు పెళ్ళి
వెల: రూ. 27/-
ఆర్డరుతోపాటు అడ్వాన్సు పంపవలెను.

# Surya
MIXER/GRINDER

* 2 సం॥లు గ్యారంటీ
* 3 స్టెయిన్‌లెస్‌స్టీల్ జార్స్
* 500 watt మోటారు
* లైఫ్‌లాంగ్ ఫ్రీ సర్వీస్
* నమ్మకమైనది. నాణ్యత గలది.

సూర్య మిక్సర్/గ్రైండర్



SIVAJI ADS

డిస్ట్రిబ్యూటర్స్:
వర్ధమాన్ ఎంటర్‌ప్రైజెస్
ప్రకాశంరోడ్, విజయవాడ-2 Ph: 62691